التوبة ـ تلغو

# పశ్చాత్తాపం




شعبة توعية الجاليات بالزلفي

هاتف: ٤٢٣٤٤٦٦ ٠٦ فاكس: ٤٢٣٤٤٧٧ ٠٦ ص.ب: ١٨٢


127

# التوبة

أعده وترجمه للغة التلغو

## شعبة توعية الجاليات في الزلفي

الطبعة الأولى: ٤/١٤٢٥

ⓒ المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر
المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي

التوبة /

....ص ؛ ...سم

ردمك: ٥-٧١-٨٦٤-٩٩٦٠

(النص باللغة التلغو)

١- التوبة (الاسلام) ، أ- العنوان

ديوي ٢٤٠ ١٤٢٥/٢٥١٩

رقم الايداع: ١٤٢٥/٢٥١٩

ردمك: ٥-٧١-٨٦٤-٩٩٦٠

الصف والإخراج: **شعبة توعية الجاليات في الزلفي**

# التوبة

﴿وَمَنْ يَعْمَلْ سُوءاً أَوْ يَظْلِمْ نَفْسَهُ ثُمَّ يَسْتَغْفِرِ اللَّهَ يَجِدِ اللَّهَ غَفُورًا رَحِيمًا﴾ النساء ١١٠

అల్లాః ఆదేశం: ﴾చెడు పని చేసినవాడు లేదా తన ఆత్మకు అన్యాయం చేసుకున్నవాడు. తరువాత క్షమాభిక్ష పెట్టు అని అల్లాఃను అర్థిస్తే, అతడు అల్లాఃను క్షమించేవాడుగా కరుణామయుడుగా తెలుసుకుంటాడు﴿. 4: నిసా: 110

## తౌబా ఘనత

సర్వస్తోత్రములు అల్లాఃకే. కరుణ, శాంతి కురువుగాక దైవప్రవక్త ﷺ పై, వారి కుటుంబికులపై, అనుచరులపై.

ఒక వ్యక్తి ఇబ్రాహీం బిన్ అద్ హం - రహిమహుల్లాః - వద్దకు వచ్చి 'నేను పాపాలు చేసి స్వయానా నాపైనే అన్యాయం చేసుకున్నాను. నాకేదైనా ఉపదేశం చేయండి' అని విన్నవించుకున్నాడు. ఇబ్రాహీం చెప్పారు: 'ఐదు విషయాలు నీవు పాటించగలిగితే పాపం వల్ల నీకు నష్టం కలగదు (నీతో పాపం జరగదు). అవేమిటి? అని అతడడిగాడు. ఇబ్రాహీం ఇలా సమాధానం చెప్పారు:

1- "పాపం చేయాలనుకున్నప్పుడు అల్లాః ఇచ్చే ఆహారం తినడం మానుకో!". అయితే ఎక్కడి నుండి తినాలి? ఈ ధర్తి పై ఉన్నదంతా అల్లాఃదే కదా? అని అతడన్నాడు.

   ఇబ్రాహీం చెప్పారు: అల్లాః ఇచ్చిన ఆహారం తిని, అల్లాః అవిధేయతకు పాల్పడటం (పాపం చేయుట) న్యాయమేనా? 'కాదు' అని అతడు సమాధానం పలికి, రెండవదేమిటి? అని అడిగాడు.

2- "నీవు పాపం చేయాలనుకున్నప్పుడు అల్లాః యొక్క భూమిపై నివసించకు". అతడు చెప్పాడు: ఇది మొదటిదానికంటే మరి కష్టమైనది. అయితే ఎక్కడ ఉండాలి?

ఇబ్రాహీం చెప్పారు: అల్లాః భూమిపై ఉండి, దుష్కార్యాకి పాల్పడటం మంచిదేనా? అతడన్నాడు: లేదు. మూడవదేమిటో తెలపండి?

3- "నీవు పాపం చేయాలనుకున్నప్పుడు అల్లాః చూడని ప్రాంతంలోకి వెళ్ళు". 'అయితే ఎక్కడికెళ్ళాలి? రహస్యబహిరంగాలన్నియూ ఆయనకు తెలుసు కదా అని అతడు వాపోయాడు.

ఇబ్రాహీం చెప్పారు: అల్లాః ఇచ్చిన ఆహారం భుజిస్తూ, ఆయన ధర్తిపై నివసిస్తూ, ఆయన చూస్తూ ఉండగా పాపానికి ఒడికడతావా? అతడన్నాడు: అలా చెయను. అయితే నాలగవదేమిటి?

4- "యమదూత ప్రాణం తీయడానికి వచ్చినప్పుడు '(ఇప్పుడే ప్రాణం తీయకండి), తౌబా చేసి, సత్కార్యాలు చేయుటకు నాకు వ్యవధి ఇవ్వండి" అని చెప్పు. అతడన్నాడు: అతడు నా మాట వినడు. నాకు వ్యవధి ఇవ్వడు కదా?.

ఇబ్రాహీం చెప్పారు: తౌబా చేసి, సత్కార్యాలు చేయుటకు చావు నుండి తప్పించుకునే స్తోమత లేనివానివి ఎలా పాపానికి ముందడుగేస్తావు?. ఐదవదేమిటో చెప్పండని అడిగాడతడు.

5- "నరకపాలకులు నిన్ను నరకంలోకి తీసుకుపోవటానికి వచ్చినప్పుడు నీవు వారితో వెళ్ళకుము" అతడన్నాడు: వారు నన్ను వదలరు. నా అర్థింపును ఆలకించరు.

అప్పుడు ఇబ్రాహీం చెప్పారు: అయితే మరి నీకు మోక్షం ఎలా ప్రాప్తం అవుతుందనుకుంటావు?

అప్పుడు ఆ వ్యక్తి ఇక చాలండి. నేను అల్లాఃతో క్షమాపణ కోరుతాను. స్వచ్ఛమైన తౌబా చేస్తాను అని అన్నాడు

అల్లాః విశ్వాసులందరికీ తౌబా ఆదేశమిచ్చాడు:

﴿وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَا الْمُؤْمِنُون لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾ النور ٣١

﴾విశ్వసించిన ప్రజలారా! మీరంతా కలసి అల్లాః వైపునకు మరలి క్షమాభిక్షను వేడుకోండి. మీకు సాఫల్యం కలగవచ్చు﴿. 24: నూర్: 31

తన దాసులను అల్లాః రెండు రకాలువారుగా పేర్కొన్నాడు.

1- తౌబా చేయువారు. 2- తన ఆత్మపై జుల్మ్ (అన్యాయం) చేయువారు. అల్లాః ఆదేశం:

﴿ وَمَنْ لَمْ يَتُبْ فَأُولَئِكَ هُمُ الظَّالِمُون ﴾ الحجرات ١١

﴾తౌబా చేయనివారే (జుల్మ్ చేయు) దుర్మార్గులు﴿ 49: హుజురాత్: 11

మానవుడు ఎల్లప్పుడూ తౌబా అవసరం గలవాడు. ఎందుకనగా ప్రతీ మనిషి అపరాధం చేయువాడు. అపరాధుల్లో తౌబా చేయువారే మంచివారు.

అనేక మంది గురిఅయిన ఓ పెద్ద ఏమనగా, నిర్లక్ష్య కారణంగా వారు కొన్ని పాపాలు (చిన్నవిగా భావించి) రేయింబవళ్ళు అపరాధాలు చేస్తూ ఉంటారు. అందులో కొందరు పాపాన్ని అతి చిన్న చూపుతో చూస్తూ, అల్పమైనదిగా భావిస్తారు. దాన్ని ఏ మాత్రం లక్ష్యపెట్టరు.

(కాని మన ప్రపక్త సహచరుల దృష్టిలో పాపం ఎలా ఉండెనో చూడండి). ఇబ్ను మస్ఊద్ ﷺ ఇలా తెలిపారు:

إنّ الْمُؤْمِن يرى ذُنوبهُ كأنّهُ قاعدٌ تحتَ جبلٍ يخافُ أنْ يقعَ عليـه، وإنّ الفاجر يرى ذُنوبهُ كذُبابٍ مرّ على أنفه فقال به هكذا - أي بيده - فذبّهُ عنهُ.

"ఒక విశ్వాసుడు తన పాపాలను ఎలా భావిస్తాడంటే అతడు ఓ కొండ క్రింద కూర్చున్నాడు, అది అతనిపై ఇప్పుడో, అప్పుడో పడనుందని

భయపడతాడు. దుర్మార్గుడు తన పాపాల్ని ఒక ఈగ మాదిరిగా భావించి, అతని ముక్కుపై అది వాలినప్పుడు తన చెయితో "ఇలా అంటాడు" అది లేసిపోతుందని అనుకుంటాడు.

జ్ఞానంగల విశ్వాసుడు పాపం చిన్నదేకదా అని చూడడు. పాపం చేసినందుకు (దాని శిక్ష ఎంత) పెద్దదో అది చూస్తాడు. మానవుడు నిరపరాధుడు కాదు కనుక అల్లాః అతని కొరకు తౌబా ద్వారం తెరచి ఉంచాడు. తౌబా చేయాలని ఆదేశించాడు. ఆయన ఆదేశం:

﴿ قُلْ يَا عِبَادِيَ الَّذِينَ أَسْرَفُوا عَلَى أَنْفُسِهِمْ لاَ تَقْنَطُوا مِنْ رَحْمَةِ اللَّهِ إِنَّ اللَّهَ يَغْفِرُ الذُّنُوبَ جَمِيعًا إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴾ الزمر ٥٣

«ఓ ప్రవక్తా! ఇలా అను. 'మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాః అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు. కరుణించే వాడునూ». 39: జుమర్: 53. ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

((التَّائِبُ مِنَ الذَّنْبِ كَمَنْ لاَ ذَنْبَ لَهُ)) رواه ابن ماجة

"పాపం చేసిన తరువాత (పశ్చాత్తాపపడి) తౌబా చేసే వ్యక్తి, ఏ మాత్రం పాపం లేని వ్యక్తిగా మారుతాడు". (ఇబ్ను మాజ).

ఇంతేకాదు, అతడు చేసిన తౌబాలో సత్యవంతుడైతే అల్లాః అతని పాపాల్ని పుణ్యాల్లో మారుస్తాడు. చదవండి అల్లాః ఈ ఆదేశాన్ని:

﴿ إِلاَّ مَنْ تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَأُولَئِكَ يُبَدِّلُ اللَّهُ سَيِّئَاتِهِمْ حَسَنَاتٍ وَكَانَ اللَّهُ غَفُورًا رَحِيمًا ﴾ الفرقان ٧٠

﴿ఎవడు పశ్చాత్తాపపడి, విశ్వసించి, సత్కార్యాలు చేస్తాడో, అటువంటి వాడి పాపాలను అల్లాః పుణ్యాల్లో మారుస్తాడు. అల్లాః క్షమించేవాడు, కరుణించే వాడునూ﴾ 25: ఫుర్ ఖాన్ : 70

ముస్లిం చేసే తప్పుల్లో అతి పెద్దది, తౌబా చేయడంలో జాప్యం చేయుట.

కొంతమంది ఓ తప్పు చేస్తారు. అలా ఒక నిషిద్ధ కార్యానికి పాల్పడ్డారని తెలిసి కూడా తౌబా చేయడంలో జాప్యం చేస్తారు. వాస్తవానికి మృత్యువు ఆసన్నమయ్యే కాలాన్ని మనిషి ఎరుగడు. అందుకు పాపాల (విమోచనానికి) తౌబా చేయడంలో తొందరపడుట తప్పనిసరి.

తనకు గుర్తున్నవి, గుర్తులేనివి అన్ని పాపాల క్షమాపణకై అధికంగా (అల్లాఃను అర్థించుట) తప్పనిసరి. పాపాలు ఎంత ఘోరమైనా సరే తౌబా చేయడంలో తొందరపడుట కూడా ముస్లింపై తప్పనిసరి. మరో విషయం అతను తెలుసుకోవలసినది; దైవత్వవాదం కంటే ఘోరమైన కుఫ్ర్ (అవిశ్వాసం, తిరస్కారం) మరొకటి లేదు. అలాంటి వాదం ఫిర్ ఔన్ చేస్తూ ఇలా అన్నాడు. "సభ్యులారా! నేను కాక మీకు మరొక దేవుడెవడైనా ఉన్నాడేమో నేను ఎరుగను". (ఖు:28:38) ఇంతటి వాదం చేసినప్పటికీ అతని వైపునకు అల్లాః మూసా అలైహిస్సలాం ప్రవక్తను పంపి అతడు అల్లాఃను విశ్వసించవలసినదిగా, తౌబా చేయవలసినదిగా మూసా అలైహిస్సలాం అతనికి అదేశించాలని చెప్పాడు.

﴿اذْهَبْ إِلَى فِرْعَوْنَ إِنَّهُ طَغَى، فَقُلْ هَلْ لَكَ إِلَى أَنْ تَزَكَّى وَأَهْدِيَكَ إِلَى رَبِّكَ فَتَخْشَى﴾ النازعات ١٧-١٩

﴿ఫిర్ ఔను వద్దకు వెళ్ళు. అతను ధిక్కరించి, మితిమీరిపోయాడు. అతనితో చెప్పు, పరిశుద్ధుడవడానికి నీవు సిద్ధమేనా? నేను నీ ప్రభువు మార్గాన్ని నీకు చూపితే నీలో ఆయన పట్ల భయభక్తులు కలుగుతాయా? (79: నాజిఆత్ : 17-

19). (అంత దుర్మార్గుడైన ఫిర్ఔన్) ఒక వేళ (మూసా ﷺ మాటను) స్వీకరించి, తౌబా చేసియుంటే అల్లాః తప్పక క్షమించేవాడు.

ఇది కూడా తెలుసుకో! ఎవరయినా ఒక పాపం నుండి తౌబా చేసిన తరువాత మళ్ళీ అదే పాపానికి పాల్పడితే మళ్ళీ తౌబా చేయాలి. తప్పు జరిగినప్పు-డల్లా తౌబా చేస్తూ ఉండాలి. అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందవద్దు.

عن أنس ﷺ قال: سمعت رسول الله ﷺ يقولُ: قال الله تعالى: ((يَا ابنَ آدَمَ! إنَّكَ مَا دَعَوْتَنِي وَرَجَوْتَنِي غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ فِيكَ وَلاَ أُبَالِي، يَا ابْنَ آدَمَ! لَوْ بَلَغَتْ ذُنُوبُكَ عَنَانَ السَّمَاءِ ثُمَّ اسْتَغْفَرْتَنِي غَفَرْتُ لَكَ وَلاَ أُبَالِي، يَا ابْنَ آدَمَ! إِنَّكَ لَوْ أَتَيْتَنِي بِقُرَابِ الْأَرْضِ خَطَايَا ثُمَّ لَقِيتَنِي لاَ تُشْرِكُ بِي شَيْئًا لَأَتَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً )) رواه الترمذي

అనస్ ﷺ కథనం ప్రకారం: అల్లాః ఇలా చెప్పాడని దైవప్రవక్త ﷺ తెలుపగా ఆయన విన్నారు: "ఓ మానవుడా! నీవు నన్ను విశ్వసించి, అర్థించి నప్పు-డల్లా నేను నిన్ను మన్నిస్తాను. నీవు ఏ పాపాల (మన్నింపుకై నన్ను అర్థిస్తున్నావో అవి ఎంత ఘోరమైనవి, ఎన్ని అనేది) నాకు అవసరం లేదు. ఓ మానవుడా! నీవు చేసిన పాపాలు ఆకాశం వరకు చేరుకునే (అంత ఎక్కువ అయినప్పటికీ) నీవు నాతో క్షమాభిక్ష కోరినచో నేను క్షమిస్తాను. (నీవు చేసిన పాపాలు ఎలాంటివి, ఎంత అనేది) నాకు అనవసరం. ఓ మానవుడా నీవు నాతో కలసినప్పుడు (నీ కర్మపత్రంలో) భువి నిండ పాపాలు ఉన్నా, నీవు నాతో ఎవరిని సాటి కల్పించనిచో అంతే పరిమాణంగల క్షమ, మన్నింపు-లతో నేను నిన్ను కలసి (నిన్ను మన్నిస్తాను). (తిర్మిజి).

కొంతమంది అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందుతారు. అది వారి అప-రాధాలు, పాపాలు అధికమైనవని, లేక ఒకసారో, కొన్నిసార్లో తౌబా చేసి, తిరిగి అదే పాపానికి పాల్పడ్డారని, ఇక దైవం మన్నించడని భావించి, ఇంకా

పాపాలు చేస్తునే ఉంటారు. తౌబా చేయడం, అల్లాః వైపునకు మరలడం మానేస్తారు. కాని వారు చేసేది ఘోరమైన తప్పు ఇదే. అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందేది అవిశ్వాసులు, తిరస్కారులు మాత్రమే. అల్లాః ఆదేశం చూడండి:

﴿قُلْ يَا عِبَادِيَ الَّذِينَ أَسْرَفُوا عَلَى أَنْفُسِهِمْ لا تَقْنَطُوا مِنْ رَحْمَةِ اللَّهِ إِنَّ اللَّهَ يَغْفِرُ الذُّنُوبَ جَمِيعًا إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ﴾ الزمر ٥٣

❁ఓ ప్రవక్తా! ఇలా అను, మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాః అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు. కరుణించేవాడు❁. (39: జుమర్: 53) మరోచోట:

﴿إِنَّهُ لاَ يَيْأَسُ مِنْ رَوْحِ اللَّهِ إِلاَّ الْقَوْمُ الْكَافِرُونَ﴾ يوسف ٨٧

❁ఆయన కారుణ్యం పట్ల కేవలం అవిశ్వాసులే నిరాశ చెందుతారు❁. (12: యూసుఫ్: 87).

మరి కొందరు కొన్ని రకాల పాపాల నుండి తౌబా చేయరు. అది ప్రజల మాటలకు, పదంతులకు భయపడో, లేక తను ఏ సమాజంలో జీవితం గడుపుతున్నాడో అందులో అతని ప్రతిష్ఠకు ముప్పు కలుగుతుందన్న భయంతో, లేక తను చేసే పని, ఉద్యోగం పోతుందున్న భయంతో. కాని అతను సమాధిలో ఒంటరిగా ఉండే విషయాన్ని, తన ప్రభుపు సమక్షంలో హాజరు కావలసిన విషయాన్ని, తన ప్రభుపు అతన్ని అతని ఆచరణాల గురించి ప్రశ్నించనున్న విషయాన్ని మరచిపోతాడు. ఫలానా, ఫలానా ఎవరెవరైతే అతని తౌబాను అడ్డుపడుతున్నారో, దుష్కృష్టల్ని ఆకర్షములుగా, స్థిరెనవిగా చూపిస్తున్నారో, వారు అతనికి ఏ మాత్రం

ఉపయోగపడదు. అదే అతను ఒక (దుష్కృష్టను) వదులు కుంటే అల్లాః దానికి బదులుగా మేలైనదాన్ని అతనికి నొసంగుతాడు.

మరి కొందరు తప్పుపై తప్పు చేస్తునే వుంటారు. అలా చేయకండి అని వారించినప్పుడు 'అల్లాః క్షమించేవాడు. కరుణించేవాడు' అని బదులిస్తారు. ఇది మూర్ఖత్వం. పిచ్చివాదం. ఇలా షైతాన్ వారిని దుర్మార్గంలో పడవేస్తున్నాడనడానికి ఏమాత్రం సందేహం లేదు. అల్లాః కారుణ్యం ఉన్నది వాస్తవం. కాని అది సత్కార్యాలు చేసేవారికోసం. మంకుతనంతో దుష్కార్యాలకు పాల్పడేవారికోసం కాదు. అల్లాః ఆదేశం గమనించండి:

﴿إِنَّ رَحْمَةَ اللهِ قَرِيبٌ مِنَ الْمُحْسِنِينَ﴾ الأعراف: ٥٦

﴾నిశ్చయంగా అల్లాః కారుణ్యం సత్కార్యాలు చేసేవారికి సమీపములోనే వుంది﴿. 7: ఆరాఫ్: 56. అల్లాః మన్నించు. కరుణించువాడు అయినప్పటికీ దుష్టులను శిక్షించేవాడు కూడాను. అల్లాః ఆదేశం:

﴿نَبِّئْ عِبَادِي أَنِّي أَنَا الْغَفُورُ الرَّحِيمُ، وَأَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ الْأَلِيمُ﴾ الحجر ٤٩

﴾ప్రవక్తా! నేను చాలా క్షమించేవాణ్ణి అనీ. కరుణించేవాణ్ణి అనీ. దీనితో పాటు నా శిక్ష కూడా చాలా బాధకరమైన శిక్షే అనీ నా దాసులకు తెలియజేయుము﴿ 15: హిజ్ర్: 49,50.

## తౌబా నిబంధనలు

నిజమైన తౌబాకు కొన్ని నిబంధనలున్నవి. వాటిని ధర్మవేత్తలు ఖుర్ ఆన్. హదీసుల ఆధారంగా సేకరించారు. అవి:

1- వెంటనే పాపాన్ని విడనాడాలి.

2- చేసిన (పాపాన్ని తలచుకొని) సిగ్గుపడాలి.

3- ఇక ముందు ఆ పాపం చేయకుండా ఉండడానికి దృఢ సంకల్పం చేసు-కోవాలి.

4- ఎవరిపైనా అన్యాయం చేసి ఉంటే, అతని హక్కు అతనికి తిరిగి అప్పగించాలి. లేదా అతని చేత మాఫీ చేయించుకోవాలి. దైవప్రవక్త ﷺ ఆదేశం ఇలా వుంది.

وعن أبي هريرة ﷺ عن النبي ﷺ قال: (مَنْ كَانَتْ عِنْدَهُ مَظْلَمَةٌ لِأَخِيْهِ مِنْ عِرْضِهِ أَوْ مِنْ شَيْءٍ فَلْيَتَحَلَّلْهُ مِنْ قَبْلِ أَلاَّ يَكُونَ دِينَارٌ وَلاَ دِرْهَمٌ، إِنْ كَانَ لَهُ عَمَلٌ صَالِحٌ أُخِذَ مِنْهُ بِقَدرِ مَظْلَمَتِهِ، وَإِن لَمْ يَكُن لَهُ حَسَنَاتٌ أُخِذَ مِن سَيِّئَاتِ صَاحِبِهِ فَحُمِلَ عَلَيهِ). رواه البخاري

"ఎవని పైనైతే తన సోదరునిని అవమాన పరచిన లేక మరే విధమైన అన్యాయం ఉన్నచో దిర్హమా దీనార్ (డబ్బు, ధనం) చెల్లని ఆ రోజు రాక ముందే (క్షమాపణ కోరి లేక వారికి వారి హక్కు ఇచ్చేసి) తొలగిపోవాలి. (లేదా) ఆ రోజు బాధించిన వ్యక్తి వద్ద పుణ్యాలున్నచో తను ఎంత అన్యాయం చేశాడో అన్ని పుణ్యాలు తీసుకొనబడును. అతని వద్ద పుణ్యాలు లేనిచో పీడుతుని పాపాలు తీసుకొని అతని పై వేయబడును". ఉల్లేఖన: అబూ హురైర ﷺ. (బుఖారి). పూర్తి ప్రయత్నం తరువాత కూడా (బాధితునికి) అతని హక్కు తిరిగి అప్పచెప్పే శక్తి లేకుంటే, అల్లాః మన్నింపుకై ఆశించాలి.

## హక్కుల్లో

1- ధనసంబధిత హక్కులు: ఏ విధంగానైనా దాన్ని ఆ హక్కుగలవారికి అప్పగించాలి. లేక అతని వద్దకెళ్ళి మాఫీ చేయించుకోవాలి. ఒక వేళ అతని అడ్రసు తెలియకుంటే, లేక వెతికిన తరువాత కూడా అతన్ని పొందకుంటే, లేదా అతని నుంచి తీసుకున్న పరిమాణం గుర్తు లేకుంటే ఒక పరిమాణం నిర్ణయించి అతని తరఫున దానం చేయాలి.

2- శారీరక హక్కులు: (శారీరకంగా ఒకరిని బాధించిన వ్యక్తి తౌబా చేయునప్పుడు) హక్కుగల వ్యక్తికి లొంగిపోవాలి. అతడు తన హక్కు, క్రింది మూడు విధానాల్లో ఎలాగైనా తీసుకోవచ్చు.

ఒకటి: (ప్రాయశ్చితంగా) ధనం తీసుకోవచ్చు. రెండవది: ప్రతీకారం తీసుకోవచ్చు. మూడవది: మాఫీ చేయవచ్చు. ఒక వేళ హక్కుగల వ్యక్తి తెలియకుంటే అతని తరఫున దానం చేయాలి. అతని కొరకు దుఆ చేయాలి.

3- మానభంగం (మజాలిం ఫిల్ అల్ రాజ్): అది పరోక్షంగా నిందించుట, అపనింద మోపుట, చాడీలు చెప్పుట, కలసిఉన్నవారి మధ్య విభేదాలు సృష్టించి వారిని విడదీయుట (లాంటి దుర్గుణాలు). (ఎవరు ఒక వ్యక్తిని పైదానిలో ఏ ఒక విధంగానైనా) బాధించారో, కీడు చేసారో ఆ వ్యక్తితో మన్నింపు కోరాలి. శక్త్యానుసారం వారికి కీడు చేసినదానికి బదులు మేలు చేయాలి. వారి కొరకు దుఆ చేయాలి.

## తౌబా విధానాలు

1- హంతకుని తౌబా: ఉద్దేశపూర్వకంగా హత్య చేసినవాని పై మూడు హక్కులు:

ఒకటి: దైవం హక్కు; సత్యమైన తౌబా. ఘోరమైన ఈ అపరాధముతో సిగ్గు చెందటం ద్వారా ఈ హక్కు తీరును.

రెండవది: (హతుని) వారసుల హక్కు; తను వారికి లొంగిపోవాలి. వారు తమ హక్కు (మూడిట్లో ఏ విధంగానైనా) తీసుకుంటారు. అతని నుంచి సొమ్ము తీసుకుంటారు. లేదా ప్రతీకారం తీర్చుకుంటారు. లేదా మన్నిస్తారు.

మూడవది: హతుని హక్కు: ఇహలోకములో అది తీర్చుకొనుట అసంభవం. హంతకుడు తన తౌబాలో సత్యవంతుడై, తనకు తాను హతుని వారసులకు అప్పగిస్తే అల్లాః అతని ఆ అపరాధాన్ని మన్నిస్తాడు. హతునికి ప్రళయదినాన మేలైన ప్రతిఫలాన్ని నొసంగుతాడు.

2- వడ్డీవ్యాపారి తౌబా: వడ్డీ తీసుకొనుట విడనాడాలి. ఇక ఎప్పుడూ తీసుకోకుండా ఉండడానికి దృఢ సంకల్పం చేసుకోవాలి. ఇంత వరకు తీసుకున్నదాన్ని తలుచుకొని సిగ్గుపడాలి. ఇలా అతని తౌబా నిజమగును. <u>ఇక వడ్డీవ్యాపారి వద్ద ఉన్న ధనం, ఏదైతే అతడు వడ్డీతో సంపాదించాడో, దాని విషయంలో పండితుల భేదాభిప్రాయాలున్నవి.</u>

అయితే షేఖుల్ ఇస్లాం ఇబ్ను తైమియా, షేఖ్ అబ్దుర్ రహ్మాన్ బిన్ సఅ్ దీ మరియు షేఖ్ ఇబ్ను ఉసైమీన్ (రహిమహుముల్లాః) ఇలా చెప్పారు: తౌబాకు ముందు తీసుకున్న వడ్డీ అతని వద్దే ఉంటుంది. దాన్ని తీసివేయు ఆవశ్యకత ఏమి లేదు. కాని ఏ సొమ్మైతే వడ్డీతో రానుందో ఇక దాన్ని తీసుకోకుండా కేవలం తన అసలు సొమ్ము మాత్రమే తీసుకోవాలి. ఖుర్ఆను యొక్క ఈ ఆధారానుసారం: «అల్లాః వ్యాపారాన్ని ధర్మసమ్మతం (హలాల్) చేశాడు. వడ్డీని నిషిద్ధం (హరాం) చేశాడు. కనుక తన ప్రభువు చేసిన ఈ హితబోధ అందేవ్యక్తి ముస్ముందు వడ్డీ తినటం త్యజిస్తే అతను పూర్వం తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారం చివరకు అల్లాః వద్దకే పోతుంది». (2: బఖర: 275).

# సత్యమైన తౌబా

తౌబా అంగీకరించబడాలంటే, అది కేవలం అల్లాః ప్రసన్నత కొరకు చేయుట తప్పనిసరి.

ఎవరికైతే తన పాపం తన ప్రఖ్యాతిలో, ఉద్యోగంలో అడ్డుపడుతున్నందున అతను ఆ పాపం విడనాడితే అది తౌబా అనబడదు.

ఎవరు తన ఆరోగ్యం (చెడిపోతుందన్న) భయంతో, (ఎయిడ్స్) లాంటి వ్యాధికి గురవుతాడని ఒక దుష్కృష్టను వదలుకుంటాడో అది తౌబా అనబడదు.

ఎవరు దొంగతనం చేసే శక్తి (నశించిపోయినందుకు) లేక పోలీసు, లేక కాపాలాదారి భయానికి దొంగలించడం మానేస్తాడో అది తౌబా కాదు.

కేవలం డబ్బు లేనందుకు మత్తు సేవించడం, మాధకద్రవ్యాలు వాడటం మానుకుంటే అది తౌబా అనబడదు.

తన మనస్పూర్తిగా కాకుండా వేరే ఏదైనా కారణం వల్ల అంటే తప్పు చేసే శక్తి లేనందుకు మాత్రమే (అది చేయకుంటే) అది తౌబా అనబడదు.

తౌబా చేయు వ్యక్తి మొదట తప్పు యొక్క చెడును గోచరించాలి. ఉదా: సచ్చమైన తౌబా (చేసిన వ్యక్తి) జరిగిన ఆ తప్పును తలచి తృప్తి చెందడం, సంతోషించడం అసంభవం. లేక భవిష్యత్ లో తిరిగి చేయాలని కాంక్షించడం కూడా అసంభవం.

అదే విధంగా (తౌబా చేసేటప్పుడు తనలో ఉన్న) మత్తు సేవించే (అలవాటు), (తన వద్ద ఉన్న) వినోద సాధనాలు, ఫోటోలు, ఫిల్ములు, మొదలైన నిషిద్ధ విషయాల్ని, వస్తువుల్ని తన నుండి దూరం చేయుట తప్పనిసరి. దుష్కార్యాలకు తోడ్పడే మిత్రుల్ని సయితం విడనాడాలి.

ప్రళయదినాన దుష్మిత్రులు పరస్పరం ఒకరికొకరు శపించుకుంటారు. అందుకు తౌబా చేసిన వ్యక్తి తన పాత మిత్రుల్ని (సత్కార్యాలు చేయుటకు) ఆహ్వానించాలి. వారికి బోధించాలి. అలా చేయలేకపోతే వారికి దూరంగానైనా ఉండాలి.

తౌబా చేసిన కొందరు తన పాత మిత్రుల్ని (ధర్మం వైపునకు) పిలిచే సాకుతో మళ్ళీ వారితోనే కలసిపోవటానికి షైతాన్ ప్రేరేపిస్తాడు. స్వయంగా వారు బలహీనులే కాబట్టి వారి మిత్రుల్లో మంచి ప్రభావం చూపలేక పోతారు. ఇలా ఇది పాత పాపానికి పాల్పడడానికి కారణం అవుతుంది. అందుకు అతను వారికి బదులు మంచి మిత్రుల్ని ఎన్నుకోవాలి. వారు మంచిలో అతనికి తోడ్పడుతారు. సన్మార్గం చూపిస్తారు.

# తౌబాకు సహాయపడే విషయాలు

1- నైర్మల్యం, స్వఛ్ఛత అల్లాః కొరకే ఉండాలి:- పాపం వదలడానికి ఇది ప్రయోజనకరమైన ఆధారం. దాసుడు తన ప్రభువు కొరకే నైర్మల్యం చూపినప్పుడు, పశ్చాత్తాపపడి, క్షమాభిక్షలో సత్యవంతుడైనప్పుడు అల్లాః ఆ విషయంలో అతనికి సహాయపడుతాడు. తౌబా చేయడానికి అతన్ని అడ్డగించే వాటిని అల్లాః అతని నుండి దూరం చేస్తాడు.

2- మనుసును నిర్బంధించుట:- ఒక వ్యక్తి పాపం చేయకుండా తన మనస్సును నిర్బంధించాడంటే అల్లాః అతనికి సహాయపడుతాడు. అల్లాః ఆదేశం

﴿ وَالَّذِينَ جَاهَدُوا فِينَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا وَإِنَّ اللَّهَ لَمَعَ الْمُحْسِنِينَ ﴾ العنكبوت ٦٩

❖మా కొరకు తీవ్ర ప్రయత్నం చేసేవారికి మేము మా మార్గాలను చూపుతాము❖ 24: అన్కబూత్: 69

3- పరలోక ధ్యాస:- అల్పమైన ఇహలోకాన్ని, అతిత్వరలో నశించే ఈ ప్రపంచాన్ని తలచి, విధేయులకు పరలోకంలో సిద్ధమున్న భోగభాగ్యాలు, అవిధేయులకు ఉన్న కఠిన శిక్షను తల్చుకుంటూ ఉంటే అపరాధానికి గురికాకుండా ఉండడానికి ఇది ముఖ్యమైన అడ్డుగా నిలుస్తుంది.

4- ప్రయోజనకరమైన వాటిలో కార్యమగ్నుడై, ఒంటరితనం, తీరిక లేకుండ ఉండుట:- పాపాల్లో పడటానికి ముఖ్య కారణం తీరిక. ఇహపరాల్లో లాభం చేకూర్చే వాటిలో మనిషి నిమగ్నుడైయుంటే చెడు, దుర్మార్గం (చేయడానికి) తీరికపొందడు.

5- మోహోద్రేకకరమైన వాటి నుండి, పాపాన్ని గుర్తు చేసే వాటి నుండి దూరముండుట:- పాపానికి గురిచేసే కారణాల్ని ప్రేరేపించే వాటినుండి, ఫిల్ములు చూడటం నుండి, నీతిమాలిన పాటలు వినటానికి, అశ్లీల రచణాలను, నీతిబాహ్యమైన మ్యాగ్జిన్స్ (పత్రికలు) చదవటానికి ఇలా వాంఛల్ని ఉత్తేజనం చేసేవాటి నుండి దూరముండాలి.

6- మంచివాళ్ళ తోడు, దుర్మార్గులకు దూరంగా ఉండుట:- మంచి వాళ్ళ తోడు మంచి చేయుటకు సహాయపడుతుంది. పుణ్యాత్ములను అనుసరించాలని ప్రోత్సహిస్తుంది. దుర్మార్గానికి, చెడుకు అడ్డుపడుతుంది.

7- దుఆ:- మహాప్రయోజనకరమైన చికిత్స ఇది. దుఆ విశ్వాసుల ఆయుధం. అవసరాలు తీర్చే బలమైన హేతువు. అల్లాః ఆదేశం:

﴿وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ﴾ الغافر ٦٠

॰మీ ప్రభువు ఇలా అంటున్నాడు. నన్ను ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను॰ 40: మోమిన్: 60. మరో ఆదేశం:

﴿ادْعُوا رَبَّكُمْ تَضَرُّعًا وَخُفْيَةً﴾ الأعراف ٥٥

﴾మీ ప్రభువును వేడుకోండి. విలపిస్తూ, గోప్యంగానూ﴿ 7: ఆరాఫ్: 55. మరో చోట:

﴿وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌ أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِي فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ﴾ البقرة ١٨٦

﴾నా దాసులు నా గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం పలుకుతాను అనీ ఓ ప్రవక్తా నీవు వారికి తెలుపు. కనుక వారు నా సందేశం విని దానిని స్వీకరించాలి. నన్ను విశ్వసించాలి. (ఈ విషయం నీవు వారికి వినిపించు) వారు ఋజుమార్గం పొందే అవకాశం ఉంది﴿ 2: బఖర: 186

# పాప విమోచనాలు

అల్లాః తన దాసులపై విధించిన ప్రార్థనల్లో తన దయ, కరుణాతో కొన్నిటిని చిన్నపాపాలకు విమోచనాయుధాలుగా చేశాడు. అందులో:

1- ఐదు పూటల నమాజులు: దైవప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు:

((أَرَأَيْتُمْ لَوْ أَنَّ بِبَابِ أَحَدِكُمْ نَهْرًا غَمْرًا يَغْتَسِلُ فِيهِ كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ هَلْ يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ؟ قَالُوا: لاَ يَارَسُولَ اللَّهِ. قَالَ: كَذَلِكَ الصَّلَوَاتُ الْخَمْسُ يَمْحُو اللَّهُ بِهِنَّ الذُّنُوبَ وَالْخَطَايَا)) رواه أهل السنن

"మీలో ఎవరి గడప ముందయినా ఒక కాలువ ప్రవహిస్తూ ఉండి, అతడు అందులో ప్రతిదినం ఐదు సార్లు స్నానం చేస్తూ ఉంటే, అతని దేహంపైన ఏమయినా మలినం ఉండగలదా చెప్పండి?" అని ప్రశ్నించారు మహాప్రవక్త

ﷺ. దానికి సహచరులు "వీల్లేదు. మలినం ఉండటానికి ఏ మాత్రం వీల్లేదు" అని సమాధానమిచ్చారు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా బోధించారు: "ఐదు వేళల నమాజ్ కూడా ఇంతే. అల్లాః ఈ నమాజ్ ల ద్వారా పాపాలను తుడిచి వేస్తాడు".

2- జుమా నమాజు: దైవప్రవక్త ﷺ ఆదేశం:

((مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوءَ، ثُمَّ أَتَى الْجُمُعَةَ فَاسْتَمَعَ وَأَنْصَتَ، غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى وَزِيَادَةُ ثَلَاثَةِ أَيَّامٍ...)) رواه مسلم

"ఎవరు శుభ్రంగా, సముచిత రీతిలో వుజూ చేసి, జుమా నమాజు కొరకు (మస్జిద్ వచ్చి) నిశ్శబ్దంగా ప్రసంగం వింటారో, వారి కొరకు ఈ జుమా నుంచి మరో జుమా వరకు మరియు అధికంగా మూడు రోజులలో (వారు చేసిన పాపాలు) క్షమించబడుతాయి". (ముస్లిం)

3- రమజాను ఉపవాసాలు: దైవప్రవక్త ﷺ ఆదేశం:

((مَن صَامَ رَمَضَانَ إِيمَانًاوَاحتِسَابًا غُفِرَلَه مَا تَقَدَّمَ مِن ذَنبِه)). رواه البخاري

"ఏ వ్యక్తి నిండు విశ్వాసము మరియు పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ ఉపవాసాలు పాటిస్తాడో అతను పూర్వం చేసిన పాపాలు మన్నింపబడుతాయి". (బుఖారి, ముస్లిం).

4- హజ్: దైవప్రవక్త ﷺ ఆదేశం:

((مَنْ حَجَّ هَذَا الْبَيْتَ، فَلَم يَرفُثْ وَلَم يَفْسُقْ، رَجَعَ كَيَوْمِ وَلَدَتْهُ أُمُّهُ)) متفق عليه

"ఎవరైతే ఏలాంటి వాంఛలకు లోనవకుండా, దైవాజ్ఞల్ని ఉల్లంఘించకుండా హజ్ చేసి తిరిగి వెళ్తాతారో, వారు తమ తల్లి గర్భము నుంచి పుట్టినప్పటి స్థితిలో తిరిగి వెళ్తారు". (బుఖారి, ముస్లిం).

5- అరఫ ఉపవాసము: దైవప్రవక్త ﷺ ఆదేశం:

((صَومُ يَومِ عَرَفَةَ يُكَفِّرُ السَّنَةَ الْمَاضِيَةَ وَالْبَاقِيَةَ)) رواه أحمد

"అరఫ రోజు ఉపవాసమున్న కారణంగా గడిసిన ఒక సంవత్సరము, రానున్న ఒక సంవత్సరం పాపాలు మన్నించబడుతాయి. (అహ్మద్)

6: అస్వస్థ, కష్టాలు: దైవప్రవక్త ﷺ ఆదేశం:

((مَا يُصِيبُ الْمُسلِمَ مِنْ نَصَبٍ، وَلاَ وَصَبٍ، وَلاَ هَمٍّ، وَلا حُزنٍ، وَلاَ أذًى، وَلاَ غَمٍّ حَتَّى الشَّوْكَةِ يُشَاكُهَا إلاَّ كَفَّرَ اللَّهُ بِهَا مِن خَطَايَاه)) متفق عليه

"ఒక విశ్వాసికి, అలసట, అవస్త, చింత, వ్యాకులత, బాధ, దుఃఖము కలిగినచో, చివరికి ఒక ముళ్ళు కుచ్చుకున్నా అందుక్కారణంగా అల్లాః అతని పాపాల్ని క్షమిస్తాడు". (బుఖారి, ముస్లిం). మరోక హదీసులో:

((مَنْ يُرِدِ اللّهُ بِهِ خَيْرًا يُصِبْ مِنْهُ)) رواه البخاري

"అల్లాః ఎవరికి మేలు చేయగోరుతాడో వారిని పరీక్షిస్తాడు". (బుఖారి).

7- అల్లాః అధికంగా పాపాల్ని మన్నించే కారణాలలో ముఖ్యమైనది "ఇస్తిగ్ ఫార్". అల్లాః ఆదేశం:

﴿وَمَا كَانَ اللّهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُونَ﴾ الأنفال ٣٣

﴾ప్రజలు క్షమాభిక్ష కొరకు ప్రార్థిస్తూ ఉంటే, వారిని శిక్షించటం అనేది అల్లాః సాంప్రదాయం కాదు﴿ 8: అనాఫాల్: 33. దైవప్రవక్త ﷺ ఆదేశం:

((طُوبَى لِمَنْ وَجَدَ فِي صَحِيفَتِهِ اسْتِغْفَارًا كَثِيرًا)) رواه ابن ماجة والبيهقي

"ఎవరు తమ కర్మపత్రంలో ఎక్కువగా క్షమాభిక్షను చూస్తారో వారికి శుభవార్త". (ఇబ్ను మాజ, బైహాఖి).

# ప్రశ్నోత్తరాలు

1- ప్ర: నేను తౌబా చేయాలనుకుంటున్నాను. కాని నా పాపాలు చాలా ఉన్నవి. నేను భూతకాలములో చేసిన పాపాలన్నింటిని దైవం మన్నిస్తాడో లేదో తెలియదు?

జ: అల్లాః ఇలా చెప్పాడు:

﴿ قُلْ يَا عِبَادِيَ الَّذِينَ أَسْرَفُوا عَلَى أَنْفُسِهِمْ لا تَقْنَطُوا مِنْ رَحْمَةِ اللَّهِ إِنَّ اللَّهَ يَغْفِرُ الذُّنُوبَ جَمِيعًا إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ﴾ الزمر ٥٣

*ఓ ప్రవక్తా! ఇలా అను. 'మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాః కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాః అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు. కరుణించేవాడునూ'. 39: జుమర్: 53. హదీసె ఖుదుసీలో అల్లాః ఇలా తెలిపాడు.

عن أنس ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: يا ابن آدم إنك ما دعوتني ورجوتني غفرت لك على ما كان فيك ولا أبالي. يا ابن آدم لو بلغت ذنوبك عنان السماء ثم استغفرتني غفرت لك ولا أبالي. يا ابن آدم إنك لو أتيتني بقراب الأرض خطايا ثم لقيتني لا تشرك بي شيئا لأتيتك بقرابها مغفرة )) رواه الترمذي

అనసు ﷺ కథనం ప్రకారం: అల్లాః ఇలా చెప్పాడని దైవప్రవక్త ﷺ తెలుపగా ఆయన విన్నారు: "ఓ మానవుడా! నీవు నన్ను విశ్వసించి అర్థించినప్పుడల్లా నేను నిన్ను మన్నిస్తాను. నీవు ఏ పాపాల (మన్నింపుకై నన్ను అర్థిస్తున్నావో అవి ఎంత ఘోరమైనవి. ఎన్ని అనేది) నాకు అవసరం లేదు. ఓ మానవుడా! నీవు చేసిన పాపాలు ఆకాశం వరకు చేరుకునే (అంత ఎక్కువ అయినప్పటికి) నీవు నాతో క్షమాభిక్ష కోరినచో నేను క్షమిస్తాను. (నీవు చేసిన

పాపాలు ఎలాంటివి, ఎంత అనేది) నాకు అనవసరం. ఓ మానవుడా నీవు నాతో కలసినప్పుడు (నీ కర్మపత్రంలో) భువి నిండ పాపాలు ఉన్నా, నీవు నాతో ఎవ్వరినీ సాటి కల్పించనిచో అంతే పరిమాణంగల క్షమ, మన్నింపుతో నేను నిన్ను కలసి (నిన్ను మన్నిస్తాను). (తిర్మిజి)

అంతేకాదు, తన దాసుల కొరకు అల్లాః కారుణ్యం మరీ విశాలమైనది. ఎవరు తమ తౌబాలో సత్యవంతుడై తేలుతాడో అల్లాః వారి గతంలో చేసిన పాపాల్ని పుణ్యాల్లో మారుస్తాడు. అల్లాః ఆదేశం:

﴿إِلاَّ مَنْ تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَأُولَئِكَ يُبَدِّلُ اللَّهُ سَيِّئَاتِهِمْ حَسَنَاتٍ وَكَانَ اللَّهُ غَفُورًا رَحِيمًا﴾ الفرقان ٧٠

*ఎవడు పశ్చాత్తాపపడి, విశ్వసించి మంచి పనులు చేస్తాడో, అటువంటి వాడి చెడులను అల్లాః పుణ్యాల్లో మారుస్తాడు. అల్లాః క్షమించేవాడు, కరుణించేవాడునూ* 25: ఫుర్ ఖాన్: 70

2- ప్ర: నాకు తౌబా చేయాలనుంది. కాని నా దుష్టసహచరులు నన్ను ఈ పని చేయనివ్వడం లేదు. ఇందుకు నా బలహీనతా, నీరసం కూడా తోడ్పడుతుంది. ఏమి చేయాలి?

జ: ఓపిక మరియు తౌబాపై నిలకడ ఎంతైనా అవసరం. తన తౌబాలో సత్యత ఎంత వరకు చూపుతున్నాడనేదానికి ఇది పరీక్ష. కాని వారిని అనుసరించకుండా జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. అల్లాః ఆదేశం చూడండి.

﴿فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَلَا يَسْتَخِفَّنَّكَ الَّذِينَ لَا يُوقِنُونَ﴾ الروم ٦٠

*సహనంతో ఉండు. అల్లాః వాగ్దానం సత్యమైనది. విశ్వాసహీనులను నిన్ను వ్యాకులపరచనివ్వకు!* 30: రూం: 60

దుష్కృతులు అతన్ని వారి వైపు మలుపుకోటానికి నానారకాల ప్రయత్నాలు చేస్తారన్నది (తౌబా చేసే వ్యక్తి) తెలుసుకోవాలి. కాని ఎప్పుడైతే వారు అతని సత్యత, ధర్మం పై బలమైన నిలకడను తెలుసుకుంటారో వదిలేస్తారు.

3- ప్ర: నేను తౌబా చేయాలనుకుంటున్నాను. కాని నా పాత స్నేహితులు నలుగురిలో నన్ను అవమాన పరుస్తారని బెదిరిస్తున్నారు. వారి వద్ద నా ఫోటోలు, నిదర్శనాలున్నవి. నా ప్రఖ్యాతి (మట్టిలో కలుస్తుందని) భయముంది. నేనేమి చేయాలి?

జ: ముందు షైతాన్ మిత్రులతో సమరం చేయాలి. వాస్తవంగా షైతాన్ జిత్తులు ఎంతో బలహీనమైనవని తెలుసుకోవాలి.

ఇది కూడా తెలుసుకోవలసినది; ఒక వేళ నీవు వారికి మొగ్గు చూపావంటే వారు మరిన్ని రుజువులు నీ ముందుకు తెస్తారు. నీవు మొదటికి, చివరికి అంతా నష్టపోతావు. కాని నీవు అల్లాః పై నమ్మకం కలిగియుండు. ఇంకా ఇలా అను: "హస్బియల్లాహు వ నిఅ్ మల్ వకీల్" (నాకు అల్లాఃయే చాలు. ఆయనే శ్రేష్ఠుడైన కార్యసాధకుడు).

దైవప్రవక్త ﷺ ఎవరితోనైనా భయమొందినప్పుడు ఈ దుఆ చదివేవారు:

((اللَّهُمَّ إِنَّا نَجْعَلُكَ فِي نُحُورِهِمْ، ونَعُوذُ بِكَ مِنْ شُرُورِهِمْ)) رواه أبو داود

"అల్లాహుమ్మ ఇన్నా నజ్ అలుక ఫీ నుహూరిహిం వ నఊజుబిక మిన్ షురూరిహిం" (అబూ దావూద్). (ఓ అల్లాః మేము నిన్ను వారి ఎదుట (అడ్డుగా) చేస్తున్నాము. వారి కీడుల నుండి నీ శరణు కోరుతున్నాము.

వాస్తవంగా ఇది కఠిన సందర్భం. కాని అల్లాః కూడా భయభక్తులుగలవారికి తోడుగా ఉన్నాడు. ఆయన వారిని అవమాన పరచడు. భక్తులకు అల్లాః సహాయంగా ఉన్న ప్రత్యక్ష సాక్ష్యంగా ఈ గాధ చదువు. మర్ సద్ బిన్ అబీ

మర్ సద్ ☙ దైవప్రవక్త ☙ సహచరుడు (మదీనకు వలసపోయే శక్తి లేని) నిస్సహాయ ముస్లిములను ఆయన మక్కా నుండి మదీన చేర్పించేవారు. మక్కాలో ఆయనకు పరిచయమున్న ఒక అభిసారిక ఉండేది. ఆమె పేరు "అనాఖ్". ఆయన (మక్కాలో బందీగా ఉన్న) ఒక వ్యక్తిని మదీన తీసుకొని వెళ్తానని మాట ఇచ్చి యుండిరి. (ఇక తరువాత సంఘటన ఆయన నోట వినండి): నేను మక్కాలోకి వచ్చి పున్నమి రాత్రిలో ఒక గోడ ఛాయలో నిల్చున్నాను. "అనాఖ్" వచ్చి నన్ను చూసింది. దగ్గరికి వచ్చి నన్ను ఏర్పాటు చేసి 'వచ్చేసెయి. ఈ రాత్రి కలసి (ఆనందగా) గడుపుదాము' అని నాతో అంది. "అనాఖ్" అల్లాః వ్యభిచారాన్ని నిషిద్ధం చేసాడు" అని నేను బదులిచ్చాను. అంతలోనే 'ఓ ప్రజలారా! ఈ వ్యక్తి మీ ఖైదీలను విడిపించుకు వెళ్తున్నాడు' అని అరిచింది. అప్పుడే ఎనిమిది మంది నా వెంట పడ్డారు. నేను పరిగెత్తి ఒక గుహలో ప్రవేశించాను. వారు ఆ గుహ వరకు వచ్చి నాపైనే (అంటే: గుహ ముఖద్వారం వద్ద) నిలుచున్నారు కాని అల్లాః వారిని అంధులు చేశాడు (వారు నన్ను చూడలేకపోయారు). చివరికి వారు తిరిగి వెళ్ళారు. నేను కూడా నా ఆస్నహాతుని వద్దకు వెళ్ళి ఆతన్ని మదీన చేర్పించాను.

ఈ విధంగా విశ్వాసుల్ని, తౌబా చేసేవారిని అల్లాః కాపాడుతాడు.

ఒక వేళ నీవు భయపడే విషయమే బయటపడి, (నీ విషయాన్ని) స్పష్టం చేయవలసిన అవసరం వచ్చినప్పుడు, నీ నిర్ణయాన్ని ఎదుటివారి ముందు విస్పష్టం చేయి. నీవు చేసిన దాన్ని ఒప్పుకుంటూ "అవును నేను అపరాధునిగా ఉంటిని. కాని అల్లాః వైపు మరలి పశ్చాత్తాప పడ్డాను" అని నిక్కచ్చిగా చెప్పేసెయి. అసలు అవమానమన్నది ప్రళయదినం నాటి అవమానం. అల్లాః సమక్షంలో, దైవదూతలు, జిన్నాతుల, మానవుల యదుట కలుగునది.

4- ప్ర: నేను ఒక తప్పు చేసిన తరువాత తౌబా చేస్తాను. నా మనుసు అదుపులో ఉండలేక అదే తప్పు మరీ జరుగుతే, నేను ముందు చేసిన తౌబా వ్యర్థమై మొదటిది, ఇప్పటిది రెండు తప్పులూ (నా పత్రంలో) ఉంటాయా?

జ: ఒక తప్పు నుండి తౌబా చేస్తే అల్లాః అతని ఆ తప్పును మన్నిస్తాడు. అదే తప్పు తిరిగి చేస్తే, కొత్తగా ఒక తప్పు చేసినవాడి లాగే అతని లెక్క ఉంటుంది. అందుకు మళ్ళీ తౌబా చెయాలి. మొదటి తౌబా నిజమైనది. (నీ పత్రంలో రెండు పాపాలుండవు).

5- ప్ర: నేను ఒక పాపంలో మంకుతనం వహిస్తూ మరో పాపం నుండి తౌబా చేస్తే (ఈ తౌబా) అంగీకరించబడుతుందా?

జ: ఒక పాపం చేస్తూ మరో పాపం నుండి తౌబా చేస్తే (ఈ తౌబా) స్వీకరించ-బడుతుంది. కాని ఆ పాపం (ఈ తౌబా చేసిన పాపం, రెండూ) ఒకే రకమైనవి ఉండకూడదు. ఉదాహరణకు: వడ్డీ (తీసుకోకుండా) తౌబా చేసి మత్తు (సేవించకుండా ఉండడానికి) తౌబా చేయకుంటే వడ్డీ గురించి చేసిన తౌబా అంగీకరించుబడుతుంది. కాని ఒక వ్యక్తి మత్తు (సేవించకుండా ఉండడానికి) తౌబా చేసి అతడు మాదకద్రవ్యాలు, (డ్రగ్స్)కి అలవాటుపడియుండుట (మానుకోకపోవటం) లేక ఒక స్త్రీతో వ్యభిచరించి నందుకు తౌబా చేస్తూ మరో స్త్రీతో వ్యభిచారంలో ఉండి తౌబా చేస్తే, అది అంగీకరించబదు.

6- ప్ర: నేను గతంలో నమాజ్, ఉపవాసం, జకాత్ మొదలయిన కొన్ని విధులను పాటించలేదు. అందుకు నేనేమి చెయాలి?

జ: నమాజ్ యొక్క ఖజా లేదు. కాని స్వచ్ఛమైన తౌబా చేసి, ఇక ముందు శ్రద్ధగా నమాజులను కాపాడాలి. ఎక్కువగా క్షమాపణ కోరుతూ ఉండాలి. అల్లాః మన్నించవచ్చు.

ఉపవాసాలు వదిలిన వ్యక్తి, ఉపవాసం లేని రోజుల్లో అతను ముస్లింగా ఉంటే దాని ఖజా ఒక్కో రోజుకు బదులు ఒక్కో నిరుపేదకు అన్నం పెట్టాలి.

జకాత్ (విధిదానం, ఎన్ని సంవత్సరాలు చెల్లించలేదో అన్నింటినీ లెక్కించి ఒకేసారి) చెల్లించాలి.

7- ప్ర: కొంతమంది సొమ్ము నేను దొంగలించాను. తౌబా చేశాను. వారి అడ్రసు నాకు తెలియదు. ఏమి చేయాలి?

జ: పూర్తి ప్రయత్నాలు చేసి వారి అడ్రసు కనుగొనాలి. వారి అడ్రసు దొరికితే తీసుకున్న (దొంగలించిన) వారి సొమ్ము వారికి అప్పగించాలి. సొమ్ము ఎవరిదో ఆ వ్యక్తి చనిపోయి ఉంటే అతని వారసులకు ఇవ్వాలి. తగిన ప్రయత్నాలు చేసి వెతికినప్పటికి వారు తెలియకుంటే వారి తరఫున, వారికి దాని పుణ్యం లభించే సంకల్పంతో దానం చెయ్యాలి. వారు అవిశ్వాసులైనా పర్వాలేదు. వారికి దాని ప్రతిఫలం అల్లాః ఇహములోనే ఇస్తాడు. పరములో లేదు.

8- ప్ర: నేను వ్యభిచారానికి పాల్పడ్డాను. నేను ఎలా తౌబా చేసేది. (నేను వ్యభిచారం చేసిన ఆ) స్త్రీ గర్భిణి అయితే ఆ సంతానం నాదవుతుందా?

జ: స్త్రీ ఇష్టం, అంగీకారంతో చేసిన వ్యభిచారానికి నీపై కేవలం తౌబా. ఆ సంతానం నీది కాదు. అతని ఖర్చులు ఇచ్చే బాధ్యత కూడా నీది కాదు. అతడు అక్రమ సంబంధ ఫలితం (జార సంతతి) అయినందుకు. ఇలాంటి సంతానం తన తల్లితోనే ఉంటుంది.

ఈ విషయాన్ని కప్పి ఉంచడానికి ఆ స్త్రీతో వివాహం కూడా చేయకూడదు. కాని ఆ వ్యక్తి, ఆ స్త్రీ ఇద్దరూ స్వచ్ఛంగా తౌబా చేస్తే ఆ వ్యక్తి ఆమెతో వివాహం చేసుకోవచ్చు. కాని ఆమెకు గర్భం నిలిచిందా లేదా అనే విషయం స్పష్టం అయిన తరువాతనే.

ఒక వేళ అత్యాచారం, బలవంతంతో వ్యభిచారం జరిపి, ఆమెపై అత్యాచారం జరిపి బాధపెట్టినందుకు ఆమె తోటి సోదరీమనులు వివాహంలో పొందే మహర్‌కు సమానంగా మహర్ ఆమెకు ఇవ్వాలి. స్వచ్ఛమైన తౌబా

చెయ్యాలి. ఇస్లామి నాయకుని వరకు ఈ వ్యవహారం చేరుకుంటే వారిపై ధర్మప్రకారంగా "హద్" జారి చేయబడుతుంది.

9- ప్ర: ఒక మంచివ్యక్తి (సద్పురుషుని)తో నా వివాహం అయింది. వివాహానికి ముందు అల్లాః ఇష్టపడని కొన్ని సంఘటనలకు నేను గురయ్యాను. ఇప్పుడేమి చెయ్యాలి?

జ: స్వఛ్ఛమైన తౌబా చేయి. గతంలో జరిగిన దాన్ని నీ భర్తకు తెలియజేయుట నీపై అవశ్యకత ఏమి లేదు.

10- ప్ర: గుదమైధునం (సవర్గరతి) లాంటి పాపానికి గురైన వ్యక్తి తౌబా చేయునప్పుడు ఏ విధులు వర్తిస్తాయి?

జ: ఆ దుష్చర్యకు పాల్పడిన ఇద్దరూ తౌబా స్వఛ్ఛముగా, గాఢముగా చేయాలి. ఇలాంటి దుష్చర్యకు పాల్పడిన లూత్ అలైహిస్సలాం లాంటి జాతివారిపై అల్లాః ఎలాంటి విపత్తు కుర్పించాడో అతనికి తెలియదా?.

1- వారి చూపులను తీసుకొని వారిని అంధులుగా చేశాడు.

2- వారిపై పెలుడు వదిలాడు.

3- వారి ఆ నగరాన్ని తల్లక్రిందులుగా చేశాడు.

4- దాని మీద కాల్చిన మట్టితో చేయబడిన రాళ్ళు ఎడతెగకుండా కురిపించాడు. ఇలా వారందరిని నాశనము చేశాడు.

అందుకే దైవప్రవక్త ﷺ ఇలా ఆదేశించారు:

((مَنْ وَجَدْتُمُوهُ يَعْمَلُ عَمَلَ قَوْمِ لُوطٍ فَاقْتُلُوا الفَاعِلَ وَالْمَفعُولَ بِهِ)) رواه أبو داود والترمذي وابن ماجة

"లూత్ అలైహిస్సలాం జాతివారు పాల్పడిన లాంటి దుష్కార్యకు పాల్పడినవారిని మీరు చూసినట్టైతే ఆ ఇద్దరినీ నరకేయండి". (అబూ దావూద్, తిర్మిజీ, ఇబ్నె మాజ)

ఇలాంటి దుష్కార్యానికి పాల్పడినవారు స్వచ్ఛమైన తౌబా చేయుట తప్పనిసరి. అల్లాః తో అధికంగా క్షమాభిక్ష కోరుట కూడా తప్పనిసరి.

చివరిలో :- ప్రియ సోదరా! ఒక తల్లి తన పిల్ల పట్ల చూపే ప్రేమకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ ప్రేమ అల్లాః తన దాసున పట్ల చూపేవాడు అని గుర్తుంచుకో. తన తౌబా లో సత్యవంతుడైన వ్యక్తిని అల్లాః మన్నిస్తాడు. తౌబా ద్వారం తెరచి ఉంది. మూయబడలేదు.

وصلى الله وسلم وبارك على نبينا محمد وآله وصحبه أجمعين والحمد لله رب العالمين

طباعة 0554881113